# 'కుక్కను 'కరిచే మనుషులు

కప్పగంతుల మల్లికార్జునరావు

**రత్తయ్యకు జబ్బు చేసింది. పనిచేసే శక్తిపోయింది. ఆకలి..తాము పస్తున్నందుకన్నా కుక్కను పస్తుపడుకోబెడుతున్నందుకు బాధపడ్డాడు. సుబ్బి కుక్కను ఎక్కడో వదిలిరావాలని ప్రయత్నించింది. కానీ తెల్లవారేసరికి?**

డైనింగ్ టేబిల్, నగిషీ చెక్కిన కుర్చీలు సోఫా సెట్లు, సీలింగ్ ఫేనులు. వొక్కొక్కటి ఇంట్లోనుంచి వెళ్ళిపోతున్నాయి. ఇల్లు ఖాళీ అవుతోంది.

టామీ తోకాడించుకొంటూ చూస్తూ కూర్చుంది.

రత్తయ్య కళ్ళు తెరుచుకుని చూస్తూ కూర్చున్నాడు.

వాళ్ళిద్దరికీ ఆ ఇంటికథ తెల్సు. రత్తయ్యకు మాత్రం వాటి వెల కూడా తెల్సు. ప్రీతమ్‌సింగ్ గీచిగీచి బేరం ఆడి అందులో కొన్ని వస్తువుల్ని కొన్నాడు. ఇప్పుడతని భార్య అమృతాప్రీతం ఆ వస్తువుల్లో కొన్నింటిని దానంగా తెల్సిన వారికి ఇచ్చేస్తోంది. మరికొన్నింటిని కారుచౌకగా అమ్మేస్తోంది.

ప్రీతమ్‌సింగ్ ఎక్కడినుంచో కట్టుబట్టల్తో ఆ వూరు వచ్చి ఆటోమొబైల్ స్పేర్ పార్ట్స్ వ్యాపారం చేసి లక్షలు గడించాడు. ఆర్జన దగ్గర అమిత జాగ్రత్త ఖర్చుదగ్గర పిసినారి అతను అమృతం అందుకు వ్యతిరేకం కాని ఇంట్లోకూడా ఫైనాన్షియల్ కంట్రోల్ అంతా ప్రీతమ్‌సింగ్‌దేగా?

మూడునెలల క్రితం ప్రీతమ్‌సింగ్ అర్ధాంతరంగా కన్ను మూసేడు.

అందాలో ఆస్తిపాస్తులన్నిటినీ అమ్మకొని దేశం వెళ్ళిపోవటానికి నిర్ణయించుకొందిఅమృతం. ఆ లావాదేవీలన్నీ అయ్యాయి. ఇవాళ సాయంకాలం ఆమె ప్రయాణం.

రేపు తన గతేమిటా అని ఆ ఇంట్లో ఎన్నేళ్ళుగానో కాపలా కాసిన కుక్క టామీఆలోచించటం లేదు

కాని రత్తయ్య మనిషి! పేదవాడు అంచేత ఆలోచించి భయపడుతున్నాడు. వూహించుకొని ఆశపడుతున్నాడు.

రత్తయ్య మూడేళ్ళుగా ఆ ఇంట్లో అన్ని పనులు చేసేడు ప్రీతమ్‌సింగ్‌లాంటి బిజినెస్ మేన్ మెప్పు పొందేడు. అమృతానికి అతనంటే ఎక్కడలేని అభిమానం అతడి విశ్వాసాన్ని ఎప్పుడూ పొగుడ్తూంటుంది

"నువ్వొట్టి అమాయకం మనిసివి అయ్యా. డబ్బున్నోళ్ళు పనిచేసే వోళ్ళని పొగడతానే వుంటారు. కాని సెయ్యిమాత్తరం ఇదలించరు" సుబ్బమ్మ ఎన్నోసార్లు అంది తండ్రితో.

"అట్టాగనకే సుబ్బీ. అమ్మరతం అమ్మగోరు అయ్యగారిలాంటిది కాదు సూత్తుండు మనకేదో గొప్ప వస్తువులే ముట్టసెప్తారు".

"అట్టాంటాసెలు పెట్టుగోకురా అయ్యా. గొప్పోళ్ళు గొప్పోళ్ళకే పెట్టుకొంటారు గొప్పోళ్ళకే దానధరమం సేత్తారు పేదోళ్ళ మొగం కూడా సూడరు నా మాట అబద్దమేమో సూత్తుండు"

సుబ్బి మాటలు అబద్ధం కాలేదు ఎవరెవరో గొప్పవాళ్ళు కార్లలో వచ్చి అమృతాప్రీతమ్‌తో కాస్సేపు కమ్మగా యిచ్చకం కబుర్లు చెప్పి ఏదో వస్తువు పట్టుకుపోతున్నారు. కాని "ఒరేయ్ రత్తయ్యా నువ్వీ వస్తువు తీసుకోరా నా బహుమానంగా" అని ఆమె అనలేదు కనీసం "నీకేదన్నా మా గుర్తుగా ఇవ్వాలనుకుంటున్నాను రా రత్తయ్యా. నీకేం కావాలి కోరుకో" అనికూడా అనలేదు

అయినా రత్తయ్యలో ఆశ చావలేదు. డింపుడు కళ్ళాం ఆశ! సోఫాలు...ఫేన్లు... ఆ వస్తువుల్ని వొకవేళ ఇచ్చినా తనేం చేసుకోగలడు? అంచేత తనకు వుపయోగపడే విధంగా డబ్బే ముట్టచెప్తుందేమో!

అవును. అలా చేస్తుంది. అలా చేస్తే ఎంత బాగుండును? కొంత డబ్బు ఇస్తే సుబ్బికి పెళ్లి చేసేయవచ్చు కదా?

సుబ్బికి పెళ్లి చేయటమా లేకపోతే ఆ డబ్బుతో ఏదన్నా వ్యాపారం చేయటమా? రెక్కలు విరిగేలా చాకిరీ చేసి అర్ధాకలితో ఎన్నాళ్లని బ్రతకటం?

సాయంకాలమయింది. అమృతాప్రీతమ్ ప్రయాణ సమయం ఆసన్నమయింది. కారు బయట సిద్ధంగా ఉంది. సామాను కారెక్కింది.

"రత్తయ్యా. ఇట్టారా మాట" అమృతం పిలుపు.

అదుగో. బహుమతి ప్రదాన సమయం ఆసన్నమైంది.

ఆశగా వెళ్ళాడు రత్తయ్య. అమృతాప్రీతం



వాళ్లో టామీ ఉంది. దానిమెడను ప్రేమగానిమురు తోందామె:

అమ్మగారు అందరికీ బహుమతులిస్తోంది. నాకేం యిస్తుందో అని అనుకొంటున్నావు కదా రత్తయ్యా?"

తన మనసులో మాట ఎంత బాగా గ్రహించింది? ఎలాగయినా గొప్పవాళ్ళు గొప్పవాళ్లే! సుబ్బికి డబ్బున్న వాళ్ళంటే అనవసరపుఅసహ్యం!

"వేదమ్మా"

"లేదనకు రత్తయ్యా నువు వద్దన్నా నీకు బహుమతి ఇవ్వకుండా నేను వెళ్తానా? నీ అంత విశ్వాసపాత్రంగా పనిచేసేవాళ్ళు మా 'దేశం'లో దొరకనే దొరకరు నిన్ను నాతో తీసుకెళ్దామనుకొన్నానసలు. కానీ ఆ దేశంలో నువ్వుండలేవు పైగా యిక్కడ నీకు నీ వాళ్లంతా ఉన్నారు కదా"

పొంగిపోయాడు రత్తయ్య అమ్మగారికి తనంటే ఎంత ప్రేమ?

"యివాళ డబ్బిస్తే రేపు ఖర్చయిపోవచ్చు. అలా ఖర్చు కాకుండా నీకు ఎల్లప్పుడూ తోడుగా ఉండేది ఏది? యిదిగో ఈ టామీని నీకు బహుమతిగా యిస్తున్నాను. టామీ అంటే మాకెంత

నువ్వే పెంచుకో. ఏం?"

అమృతాప్రీతం కుక్కను అతనికి అప్పగించింది చకచకా వెళ్ళి కారెక్కి కూర్చుంది కారు కదిలి వెళ్ళింది.

రత్తయ్యకు నోట మాట రాలేదు. టామి అతని కాలు నాకుతోంది–ప్రేమగా.

*   *   *

చిన్నపిల్లగా టామీని కొన్నది ప్రీతమ్‌సింగ్ అయినా పెంచింది మొదటినుంచీ రత్తయ్యే దాని అలవాట్లు, స్వభావం బాగా తెల్సు అతనికి

ప్రీతమ్‌సింగ్ పిసినారి అయినా మంచి జాతి కుక్కనే కొన్నాడు మాంసం, రొట్టె, బిస్కట్లు తప్ప అది చచ్చు తిండిని తినదు రోజూ రెండు పూటలు స్నానం చేయించాలి. మెత్తటి స్థానంలో గాలి తగిలేలా చూచి దాన్ని కట్టేయాలి

స్టేటస్ సింబల్‌గానేకాక, తన సంపదను కాపలా కూడా కాస్తోంది. కనుక దానికయ్యే ఖర్చును భరించటానికి సిద్ధపడ్డాడు ప్రీతమ్‌సింగ్ కానీ దానికి చాకిరి ఎవరు చేస్తారు? అమృతా ప్రీతమ్‌కు కుక్కలంటే యిష్టంలేదు. అంచేత రత్తయ్యకు దాని మంచి చెడ్డలు చూచుకొనే భారాన్నికూడా అప్పగించాడు. తోటలో గులాబీ మొక్కల్ని పెంచినట్లు రత్తయ్య టామీని పెంచాడు.

అలా టామీకి తిండి పెట్టింది రత్తయ్య. ఎప్పుడో బుద్ధిపుట్టినప్పుడు దగ్గరికి తీసుకొని ప్రేమగా నిమురుతూ నాలుగు మాటలు మాట్లాడింది మిస్టర్ అండ్ మిసెస్ ప్రీతమ్‌సింగ్.

అందుకే టామీ యజమానురాలివెంట పడలేదు రత్తయ్యను యజమానిగా క్షణంలో అంగీకరించే

"ఏందయ్యా అమ్మగారు ఎల్లాఎల్లా ఈ జాతి కుక్కను నీకు బవుమానంగా యిచ్చిపోయారా? ఎనకటికెవరో మారాజు అడుక్కునే ముట్టోడికి దయతల్చి ఏనుగును బగుమానంగా ఇచ్చాడంట! అట్టుందిది మనకే తిండిలేదే! దీనికి తిండి పెట్టకుండా సంపుదామనా? నా మాట యిని గొప్పోళ్ళకెవరికైనా దీన్ని అమ్మెయ్యి" సుబ్బి తండి కుక్కతో యింటికి రాగానే ఎగతాళిచేసి సలహా ఇచ్చింది.

కాని టామీని చేజేతులా వదులుకోటానికి రత్తయ్యకు మనసొప్పలేదు. టామి కూడా రత్తయ్య దరిద్రాన్ని చూచి అసహ్యించుకోలేదు అతడిని వదిలేసి పోవటానికి ఇష్టపడలేదు.

ఉన్నంతలో రత్తయ్య టామికి ఏం లోపం చేసేవాడు కాదు టామికూడా యజమాని స్థితిని గమనించినట్టు సర్దుకుపోవటం నేర్చుకొంది. అలవాట్లు మార్చుకొంది.

ఇప్పుడది మాంసం ముట్టదు రొట్టె బిస్కట్లు తినదు శాకాహారం... కేవలం సాత్వికాహారం... అదీ పరిమితంగానే!

సత్యంకోసం రాజ్యాన్ని సైతం కోల్పోయి. సేవక వృత్తిలో వున్న హరిశ్చంద్ర మహా చక్రవర్తి కథ గుర్తుకొచ్చేది రత్తయ్యకు టామిని చూస్తుంటే బాధ వేసేది.

"అయ్యా, టామి మనింటికొచ్చినప్పుడు ఎలా గుండేది? సింహంలాగుండేది. ఇప్పుడు, మేకపిల్లలాగుంది. మనం బాధపడతా ఆ జీవిని బాధపెట్టడం పాపమయ్యా! నా మాట యిని ఎవురన్నా గొప్పోళ్ళ యింటిదగ్గర వదిలేసిరా"

రత్తయ్యకు కుక్కను అమ్ముకోటానికి బుద్ధి పుట్టలేదు. ధనవంతులు కొందరిని కల్సి కుక్కను వూరికే పెంచుకోటానికిస్తానన్నాడు వాళ్ళు అతడిని అనుమానించారు. మంచి జాతి కుక్కయితే వూరికే ఎందుకిస్తాడు? ఊరికే యిస్తానన్నాడంటే ఇందులో ఏదో మోసం వుంది.

ఇలా వుండగా రత్తయ్యకు జబ్బు చేసింది. పనిచేసే శక్తి పోయింది. ఆకలి ...తాము పస్తున్నందుకన్నా కుక్కను పస్తు పడుకోబెడుతున్నందుకు బాధపడ్డాడు సుబ్బి కుక్కను ఎక్కడో వదిలి రావాలని ప్రయత్నించింది. తెల్లవారేసరికి టామి యింట్లో హాజరు!

"దీన్ని మనం వదల్దామనుకున్నా ఈ కుక్క యిశ్వాసంతో మనల్నొదిలేలా లేదయ్యా! నీ రెక్క పడిపోయాక యీ పట్టణంలో మనకేముంది? మళ్ళి పల్లెకెళ్ళిపోదాంపద! మనం బతకటానికి. టామిని వొదిలించుకోటానికి ఇంతకన్నా మారగం మరోటి లేదు"

కుక్క కళ్ళుకప్పి తండ్రికూతుళ్ళు ఆ వూరు వదిలిపోయారు.

*   *   *

"భౌభౌభౌ..."

యజమాని తనని వదిలి వెళ్ళాడని టామీకి తెల్సో లేదో? కానీ ఆ గుడిసెను వదల్లేదు దాని చుట్టూ తిరుగుతూ కాపలా కాస్తోంది. లోపలికి ఎవరినీ ప్రవేశించనివ్వటంలేదు.

ఆ గుడిసె యజమాని టామీకి ఎరచూపి మచ్చిక చేసుకోవాలని ప్రయత్నించాడు ఊహూ...అది తిండిని ముడితేనా?

ఇలా కాదని కుక్కల్ని ఉచ్చులేసి పట్టేవాళ్ళకి డబ్బిచ్చి దాన్ని పట్టించాడు. వాళ్ళు దాన్ని తీసుకెళ్ళి వూరికి దూరంగా ఎక్కడో వదిలేసేరు. గుడిసెను ఎవరికో అద్దెకిచ్చేసేడు యజమాని.

అయినా తెల్లవారేసరికి టామీ ఆ గుడిసెదగ్గర




## అడుగుజాడలు

"గాంధీగారి అడుగుజాడల్లో నడవాలంటే ఏంచెయ్యాలి సెక్రెటీ?" అడిగాడు మంత్రి రత్తయ్య.

"సింపుల్ సార్! కళ్ళకు గంతలుకట్టుకోడం, చెవుల్లో దూదిపెట్టుకోవడం, నోటికి ప్లాస్టర్ అంటించుకోడం" చెప్పాడు సెక్రటరీ.

-టి.వి. దుర్గారావు (మంతాడ)

ఎలా? —అశ్విని





## మేలు

రాజకీయ శిక్షణా శిబిరం—

"ఒక పని చేయడమా; మానడమా అన్న అనుమానం వచ్చినపుడు అది పేద ప్రజలకు మేలు చేస్తుందా లేదా? అని ఆలోచించాలి" ఉపన్యసిస్తున్నాడు తాతారావు.

"ఆలోచించి?" అడిగాడు భజగోవిందం.

"మేలు జరగదు అని తేలాకే ఆ పని చెయ్యాలి" పూర్తిచేశాడు తాతారావు.

-ఎస్.వి.ఎమ్. కృష్ణారావు (నకిరేకల్లు)

ప్రత్యక్షం. కాని ఇప్పుడు అరివటంలేదు నిరీక్షిస్తున్నది గుడిసెముందే.

తిండి పెట్టినా తినదు. కృంగి కృశించిపో సాగింది.

ఈలోగా యిన్నాళ్ళు దానికి భయపడ్డ వూర కుక్కలకి ధైర్యం వచ్చింది. చీటికిమాటికి దాని మీదకి దండయాత్ర చెయ్యసాగేయి

అలాంటి ఓ తరుణంలో టామీ వెంకట్రాయుడు కళ్ళలో పడింది.

వెంకట్రాయుడిది ఒకప్పుడు చాలా సంపన్న కుటుంబం. అతని పూర్వీకులు ఆ సంపదలో చాలా భాగాన్ని గుర్రాలమీద ఖర్చుచేసేరు తన వంతుగా మిగిలిన సంపదనలో చాలా భాగాన్ని రాయుడు కుక్కలమీద ఖర్చుచేసేడు. అతని పోషణలో ఒకప్పుడు రకరకాల జాతికుక్కలు వుండేవి ఇప్పుడాయన ఇంగువ కట్టిన గుడ్డ మనుమల్ని గురించికన్నా అతను ఇప్పటికి కుక్కల్ని గురించే ఎక్కువ మాట్లాడుతాడు. కుక్కని చూడగానే అది ఏ జాతికుక్కో యిట్టె చెప్పేయగల ప్రజ్ఞాశాలినని ఆయనకు అమిత గర్వం.

'ఇంతమంచి జాతికుక్క ఈ మురికివాడలోకి ఎలా వచ్చిందబ్బా?' అనుకున్నాడు రాయుడు. టేక్సీని ఆపుచేయించాడు.

దిగి ఆ మురికివాడలోకి వెళ్ళటమా? మానటమా?

సంపద పోయినా రాయుడికి పేదవారంటే ఎలర్జీమాత్రం పోలేదు పుట్టుకతో వచ్చిన ఔన్నత్యం సంపదతో పోదని ఆయన విశ్వాసం. వచ్చినా బ్రతికినా ఏనుగు వెల ఏనుగంత వెలే! సింహం విలువ ఖడ్గమృగానికొస్తుందా?

మేలుజాతి కుక్కను, హీనజాతి కుక్కల్నుంచి రక్షించటంకోసం అతను టాక్సీ దిగి మురికివాడ లోకి అడుగు పెట్టేడు

"ఆకుక్కల్ని తరిమెయ్యి డ్రైవర్" అన్నాడు టాక్సీ డ్రైవర్‌తో.

"భయ్...భయ్..." అని చెయ్యెత్తి అదిలించగానే వూరకుక్కలు తోకలుముడిచి వెళ్ళిపోయాయి. కానీ టామీ కదల్లేదు దర్పంగా చూస్తూ నిబడింది.

"చూచావుటోయ్ డ్రైవర్! జాతికుక్కకు, వూరకుక్కకుగల భేదం అది. ఈ బిస్కట్ వేసి ఈ జాతికుక్కను పిలు, రాదు"

డ్రయివర్ ప్రయత్నించాడు రాలేదు టామీ. పైగా అరిచింది

"దాన్ని ఇప్పుడు నేనెలా మచ్చిక చేస్తానో, నెలలోగా ఈ కుక్కను సింహంలా ఎలా మారుస్తానో చూడు" అంటూ గర్వంగా మీసం మెలేసేడు రాయుడు.

* * *

సుబ్బమ్మ ఆశించినట్లు స్వగ్రామం వాళ్ళను ఆదరించలేదు. పైగా ఆకలితోపాటు అనేక సమస్యలు తలెత్తేయి అక్కడ మళ్ళీ పట్టణమే శరణ్యమయింది యీలోగా రత్తయ్య తాస్వంత ఆరోగ్యాన్ని కూడదీసుకొన్నాడు

"వొక్కసారి మనం వున్న గుడిసెలకాడి కెళ్లొస్తానే సుబ్బి. టామి కళ్ళలో మెదులుతోంది"

"ని పిచ్చిరా అయ్యా యింకా అది ఆడ వుండబోయిందా? ఒకవేళ వుండే మాత్రం మళ్ళి దాన్ని తగిలించుకొని ఏంది సేతవ్? అంతగా అయితే పని దొరకక ఎన్నడుగూనల. యిప్పుడు మనకే తిండి లేదుగదా?

పనికోసం సుబ్బమ్మ ప్రయత్నించింది. ఊహూ. వెరిచూపులు...ఎగతాళులు...ఫలితం లేని శ్రమ!

రత్తయ్యకూడా ప్రయత్నించాడు. తిరస్కారాలు...హేళనలు.

పని...పని...

ఆకలి...ఆకలి...

"యిక లాభంలేదయ్యా,ఆకలి మనల్ని సంపుతుంది. అందుకని మనం అభిమానాన్ని సంపుకోవలె. నేను..."

"వద్దే సుబ్బీ ఆపని సెయ్యకు. యీయాళ ఏదో యింట్లో పని కుదిరిపోతదా? అంతగా కాకపోతే అడుక్కోనైనా...అంతేకాని ఛీ...ఛీ!

చుర్రుమంటున్న ఎండ—అంతకన్నా చుర్రుమని మాడుస్తున్న ఆకలి!

ఒకటి రెండు అయిదు పది గడపలుఎక్కడం దిగటం.

ప్రశ్నలు...పరీక్షలు...

"యిప్పుడు పనిలేదు మళ్లీ కన్పించుపో"


ప్రాణం కడగట్టింది నీరసం. కోపవస్తోంది కళ్ళు తిరుగుతున్నాయి

యింత ముద్ద నీళ్లు కళ్ళముందు తిరుగుతూ పూరిస్తున్నాయి

హఠాత్తుగా ఆగేడతను. అన్నం దానిచుట్టూ ఆహారపదార్థాలు

ఆశ—అవసరం—అతడిని విచక్షణా శూన్యుడిని చేసింది.

వెయిట్ —ఎస్. రవిశంకర్



దొడ్డి వాకిలి అది. వాకిలిదాటి పది అడుగులు వేస్తే అన్నం

వాకిలి దాటేడు రెండడుగులు వేసేడు. ఎవరూలేరు. తనని చూడటంలేదు. మరో అడుగు యింకో అడుగు.

"భౌ భౌ భౌ..."

ఉలిక్కిపడ్డాడు. స్పృహవచ్చిందతనికి. ఛీ! తనేం చెయ్యబోతున్నాడు? అన్నం దొంగిలించబోతున్నాడు

ఆకలి ఆలోచనని జయించింది. మరో అడుగు యింకో నాలుగడుగులు వేస్తే ఆ అన్నం తనదే

కానీ కుక్క?

"భౌ భౌ భౌ..." దగ్గరకొచ్చేస్తున్నదే ముందుకా? వెనక్కా?

ముందుకేయబోతున్న అడుగు ఆగింది కుక్క కాళ్ళకడ్డంగా—

కాని అరవటంలేదు. తనని కరవబోవటంలేదు కాళ్ళు నాకుతోంది.

"టామీ, నాటామీ..." అతను అంతనీరసంలోనూ వంగి కుక్కను కౌగిలించుకొన్నాడు ప్రేమగా నిమిరాడు—దాని శరీరాన్నంతా అదిప్పుడు ప్రీతమ్‌సింగ్ యింట్లో వున్నప్పుడంత దర్జాగా, ఠీవిగా వుంది.

టామీని చూచిన ఆనందంతో తల మునకలయ్యాడు రత్తయ్య కాసేపు యింతలోనే ఆకలితో కళ్ళు తిరిగేయి నీరసం...అన్నం...

తన టామీగా? ఏంచేయదు తనని. మనుషులెవరూ తననింక చూడలేరు దొడ్డివైపుకు ఎవరూ రాలేదు లోపల ఏ పనిలో వున్నారో? ఆ అన్నం కాస్తా తీసుకువెళ్తే సరి—తన ప్రాణం సుబ్బి ప్రాణం నిలుస్తుంది

అతను అడుగు ముందుకు వేయబోయాడు. టామీ అడ్డంపడింది కాళ్ళకు అడుగు ముందుకు వెయ్యనివ్వలేదు అతడిని.

"దొంగతనానికి వచ్చానని కోపమా టామి పని దొరకలేదు. ఆకలేస్తున్నది. కాస్త అన్నం కడుపులో పడకపోతే నేనూ సుబ్బి సచ్చిపోతాము టామీ ఆ అన్నం నన్ను తీసుకుపోనివ్వవూ?" జాలిగా, ప్రాధేయపూర్వకంగా అంటూ దాన్ని పక్కకునెట్టి ముందుకు వెళ్ళబోయాడు రత్తయ్య

"భౌ భౌ భౌ..." టామి పెద్దగా అరుస్తూ అతనికి అడ్డంగా నిలబడింది.

* * *

టామీ అరుపువిని వులిక్కిపడి లేచాడు వెంకటరాయుడు. ఆ అరుపు డేంజర్ సిగ్నల్‌కు సంకేతం రైలు ప్రమాదాలు, విమాన ప్రమాదాలు అయినప్పుడు, జైలునుంచి ఖైదీ తప్పించుకుపోయినప్పుడు మోగే సైరన్ అలాంటి అరుపది

మొదటిసారి టామీ అరుపుకూడా అతను విన్నాడు. కాని శత్రువును గుర్తించినపుడు చేసే సంకేతం ఆ అరుపు శత్రువును టామి చూచుకొంటుందన్న నమ్మకం అతనికివుంది అలా ఎన్నోసార్లు దొంగల్ని పట్టుకొందది ఆజాతి కుక్క స్వభావమే అది. కానీయిదేమిటి యీరెండో అరుపు? టామీకి ఏం ప్రమాదం జరుగలేదుగదా?

వెంకట్రాయుడు దొడ్డివైపుకు వచ్చాడు. అతనితో పరివారమంతా వచ్చింది

ఎవరో దొంగవెధవ దొడ్డిదోవన లోపలికి ప్రవేశించాడన్నమాట!

కానీ యిదేం చిత్రం? సింహంలా టామీ గర్జిస్తున్నా ఆ దొంగవెధవ యిసుమంతైనా భయంలేకుండా అలా నిలబడ్డాడే?

"టామీ మటుకు? అరుస్తున్నదే కానీ వాడిమీదపడి కరవదేం? దొంగవెధవను చీల్చిచెండాడదద్దూ?

"టామీ ఎటేక్ హిమ్..." వెంకట్రాయుడు కమేండ్ చేసేడు

కానీ టామి అతని ఆజ్ఞ పాటించలేదు అరుపు మాని మెల్లగా మొరుగుతూ రత్తయ్యను బయటికి పంపసాగింది.

వెంకట్రాయుడిని చూడగానే రత్తయ్యకు ఆకలి చచ్చింది. భయం పట్టుకొంది. కాళ్ళు తడబడ్డాయి తూలి కిందపడ్డాడు

తను...తన జనం... టామీ ... యిందరు చూస్తుండగా తనయింట ప్రవేశించిన దొంగ తప్పించుకొని పారిపోవటమా? ఎంత ఇన్‌సల్ట్?

"టామీ. వాడిని పట్టుకో వెళ్ళనివ్వకు ఆగరా దొంగవెధవా తప్పించుకొని ఎక్కడికిపోతావ్?"

వెంకటరాయుడు ముందుకు దూకేడు. అతని వెనుకే అతని పరివారం.

క్రిందపడ్డ రత్తయ్య శక్తిని కూడదీసుకొని లేవటానికి ప్రయత్నిస్తున్నాడు కాని అశక్తత... నిరసం...వాళ్ళు దగ్గరికొస్తున్నారు భయం.

"టామీ..." రత్తయ్య దీనంగా అరిచాడు. కాని అప్పటికే టామీ అతడిని వదిలేసింది.



## లేవు

విలేకరితో నగ్నశ్రీ ఇలా వాపోయింది.

"నటిని కాకముందు నాకు దుస్తులు లేవు; నటిని అయ్యాక దుస్తులు వేసుకోనివ్వడంలేదు; ప్చ్..."

-ఎమ్. విమలాదేవి (విజయవాడ)

మార్పు — జయబాబు

రాను రాను మన సాధువులకి మామూలు పూజలకి తీరిక లేకుండా పోతోంది. అందుకే వేషం మార్చేను శిష్యా!



# స్నేహలత

* డి. శ్రీశైలం

వయసు 35 సం॥లు. పుస్తకాలు చదవడం. చిత్రలేఖనం హాబీలు అశోక్‌నగర్. భువనగిరి-508116. నల్గొండ జిల్లా

* వి. రాజశేఖర్

వ్యాపారం. వయసు 21 సం॥లు. సినిమాలు చూడడం హాబీ. కేరాఫ్ బాలాజీ ప్రొవిజన్ స్టోర్స్, సెయింట్ ఆంథోనీ స్కూల్ రోడ్, అన్నపురెడ్డి కాలనీ రామమూర్తి నగర్, బెంగళూర్-16

* ఎం. సత్యన్

బి యస్సీ వయసు 20 సం॥లు. కలం స్నేహం, కవితలు రాయడం, క్రికెట్ హాబీలు. గిరిగారి వీధి, పిఠాపురం 533450. తూర్పు గోదావరి జిల్లా.

* జి. ప్రశాంత్‌కుమార్

ఇంటర్, వయసు 17 సం॥లు. ప్రకృతి ఆరాధన, సినిమాలుచూడడం, ప్రయాణాలు ఇష్టాలు. కేరాఫ్ జి. బాబురావు, అడవులదివి, పల్లపట్ల తాలూకా, గుంటూరు జిల్లా

* బి. శ్రీనివాసమూర్తి

ఇంటర్. వయసు 17 సం॥లు. సినిమాలు చూడడం, చిత్రలేఖనం. పుస్తకాలుచదవడం హాబీలు. 5-1-38. బజారువీధి. సంతపేట పోస్ట్, చిత్తూరు జిల్లా-517004.

* ఎస్. అబ్దుల్‌కరీం

ఇంటర్ వయసు 20 సం॥ కలం స్నేహం. కారమ్స్ ఆడడం. సినిమాలు చూడడం హాబీలు. పోస్ట్ బాక్స్ నెం 2825 సఫ్వ, కువైట్ (అరేబియన్ గల్ఫ్)

* ఎస్. రాజగోపాల్

బి ఇ. వయసు 23 సం॥లు. పుస్తక పఠనం, సినిమాలు, క్రికెట్ హాబీలు. రూమ్ నెం. 314. సి.సి. అండ్ యు వి. సి.ఇ హాస్టల్, బెంగళూర్-560001

* జి. విజయలక్ష్మి

ఇంటర్. వయసు 17 సం॥లు కవితలు రాయడం, ప్రకృతి ఆరాధన. పుస్తక పఠనం హాబీలు. డాబరాక్ జి. వెంకట నారాయణ. మల్లికార్జునరావు పేట, 2వ లైను, గుంటూరు-522002

* హెచ్. చంద్రశేఖర్ గౌడ్

బి. కాం. వయసు 23 సం॥లు. మోటార్ బైక్ రైడింగ్, సినిమాలు చూడడం ఇష్టాలు 17/1182. రాజేంద్రనగర్, గుంతకల్-515801

* యం. ఎ. రెడ్డి

ఎం. కాం. వయసు 23 సం॥లు. స్విమ్మింగ్, చిత్ర లేఖనం. పాటలు పాడడం హాబీలు. 17/1153. రాజేంద్ర నగర్, గుంతకల్-515 801.

* కె. చంద్రుడు

జూనియర్ అసిస్టెంట్. వయసు 27 సం॥లు. సినిమాలు చూడడం పత్రికలు చదవడం. కలం స్నేహం హాబీలు. కేరాఫ్ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి కార్యాలయం భూసేకరణ, రామగిరి, నల్గొండ-508 002

* ఎమ్. దుర్గాప్రసాద్

బి. టెక్. తృతీయ. ప్రకృతి ఆరాధన. స్టాంపుల సేకరణ. పుస్తక పఠనం హాబీలు. రూం. నెం. 116. కె ఎస్. ఆర్. ఎమ్ ఇంజనీరింగ్ కాలేజ్ హాస్టల్, కడప-1.

* వి. రాఘవరెడ్డి

బి. కాం ఎల్. ఎల్. బి. వయసు 24 సం॥లు. నవలలు చదవడం, పాటలు వినడం హాబీలు. 21, ఫోర్త్ క్రాస్. మల్లేశ్వరం, బెంగళూర్-560003.

* కుమార్ నాయుడు

ఐ టి. ఐ. వయసు 20 సం॥లు సినిమాలు చూడడం. గుంతకల్ కొట్టాల, వయా గుంతకల్.

* సి ఎం. నాయుడు

ఎం. కాం. వయసు 28 సం॥లు. నవలలు చదవడం. సినిమాలు చూడడం హాబీలు. కేరాఫ్ జయలక్ష్మి ఆటో మొబైల్స్, గుంతకల్-515 801.

* పి. శ్రీనివాసులురెడ్డి

బి కాం. వయసు 22 సం॥లు. కలం స్నేహం, చిత్రలేఖనం, నవలలు చదవడం హాబీలు 320, గాంధీరోడ్, తిరుపతి-517 501.

* బి. సీతారాములు

బి. ఎ. వయసు 25 సం॥లు. పత్రికలు చదవడం, రేడియో వినడం, సినిమాలు చూడడంహాబీలు. తొర్రూరు-506 163 వరంగల్ జిల్లా

* సి. చంద్రశేఖర్

వయసు 24 సం॥లు. సినిమాలు చూడడం. రేడియో వినడం హాబీలు. 15/268 కోనన్నవీధి, గుంతకల్-515 801.

* ఎం. రమాదేవి

పదవ తరగతి వయసు 18 సం॥లు. సినిమాలు చూడడం, నవలలు చదవడం, హాబీలు. కేరాఫ్. ఎం బాబూరావు. బూర్లపేట, విజయనగరం.

* యం. శశికళ

బి. యస్సీ. ద్వితీయ. వయసు 20 సం॥లు. పాటలు పాడడం, రేడియో వినడం హాబీలు. మహిళా కళాశాల, కరీంనగర్.

❋

---

అతనిదగ్గరకొస్తున్న వెంకటరాయుడిని అడ్డగిస్తూ భీకరంగా అరవసాగింది

బిత్తరపోయాడు వెంకట్రాయుడు! యిదేమిటి? తన తిండి తిని బలిసిన జాతికుక్క. వో దొంగ వెధవను రక్షించటం కోసం తనమీదికి తిరగబడ్తున్నందుకు కోపంతో కళ్ళు ఎర్రబడ్డాయి లోపలికెళ్ళి పిస్టల్ తెమ్మని ఆర్డర్ యిచ్చాడు

"టామీ పటప్ అండ్ ఎటెక్ హిమ్-" గొంతుచించుకొని అరిచాడు

యీలోగా రత్తయ్య లేచాడు అటు రత్తయ్య యిటు రాయుడు మధ్యలో టామీ రత్తయ్యను యిటు రానివ్వటంలేదు రాయుడిని రత్తయ్య దగ్గరికి వెళ్ళనివ్వటంలేదు

రాయుడిని ముందుకు రానివ్వకుండా అరుస్తున్నది రత్తయ్యను వెళ్ళిపొమ్మని కాళ్ళునాకుతూ మొరుగుతోంది

రత్తయ్య మెల్లగా శక్తి కూడదీసుకొని దొడ్డి గుమ్మం దాటబోతున్నాడు 'ఆగు' రాయుడు ఆవేశంగా అరుస్తూ రెండడుగులు ముందుకేసేడు.

'భౌ భౌ భౌ...' అమాంతం రాయుడిమీదికి యుద్ధానికి సన్నద్ధమైనట్లు దూకింది టామీ భీకరంగా అరవసాగింది

వో హీనుడిని దొంగవెధవను రక్షించటానికి ఉన్నత జాతికి చెందిన టామీ తనతో తిరగబడ్తుందా? ఎంత అవమానం? తనజాతి మనుష్యులనే కాదు జాతి కుక్కలకి మాత్రం ఎంత అభిమానం? ఛీ...ఛీ...ఛీ...

రాయుడు వుద్రేకంతో వూగిపోతున్నాడు-కరవనున్న కుక్కలా.

ఈలోగా రత్తయ్యను మెల్లగా అక్కడినుంచి బయటికి దాటించేసింది టామీ దొడ్డితలుపు వేసింది

ప్రేమగా తోక ఆడించుకొంటూ రాయుడిదగ్గరి కొచ్చింది. అతని కాళ్ళను నాకసాగింది. ఎవరో పిస్టల్ అతని చేతిలో పెట్టేరు.

ఛీ టామీని ఎడంకాలితో తన్నేడు రాయుడు. గురిచూచి పిస్టల్ కాల్చేడు!

* * *

మర్నాడు తెల్లవారీ వారకముందే ఆ యింటి ముందుకొచ్చి టామీని గురించి విచారించి. అది చంపబడిందన్న వైనం తెల్సుకొన్న రత్తయ్య ఒక్కక్షణం స్పృహతప్పి పడిపోయాడు

"సిన్నటి దొంగ వెధవ వాడే పట్టుకోండి" రాయుడింట్లో ఎవరో అరిచారు "పట్టుకోండి... పట్టుకోండి వూరకుక్కల్లా అరుపులు

యీలోగా కోలుకొని లేచిన రత్తయ్య ఆ యింటిని ఆ మనుష్యుల్ని చూచి బిగ్గరగా నవ్వసాగేడు.

❋